**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.03-05-2018.**

# <u>విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో విజయవాడ నగరంలోని వివిద కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ది.02.05.2018వ తేది రాత్రి 11.30 నుండి 01.30 వరకు ట్రాఫిక్ అధికారులు వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిద ప్రాంతాలైన 1) గొల్లపూడి వైజంక్షన్, 2) పాముల కాలువ సెంటర్, 3) కనకదుర్గా వారధి 4) పి.ఎన్.బి.ఎస్ గేటు, 5) పి.సి.ఆర్ జంక్షన్, 6) బెంజ్ సర్కిల్, 7) తాడిగడప 100 ఫీట్ రోడ్డు, 8) రామవరప్పాడు రింగు, 9) ప్రకాశం బ్యారేజ్, 10) ఎనికేపాడు సెంటర్, 11) పడవల రేవు సెంటర్, 12) ఫుడ్ జంక్షన్, 13) రైల్వేస్టేషన్, 14) కండ్రిక సెంటర్ వద్ద రాత్రి 11.30 నుండి 01.30 వరకు ట్రాఫిక్ అధికారులు వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో మద్యంసేవించి వాహనాలను నడుతున్నందున వాహనాలను ఆపిన 104-మోటారు సైకిళ్ళులను, 14-ఆటోలను, 16-కార్లను, 13-లారీలను, 2-బస్సులను, 1-టాటా ఏ.సి, మొత్తం-150 వాహనాలను సీజ్ చేయడం జరిగినది. మద్యంసేవించి పట్టుబడిన వారిలో 550+ ఎమ్.జి-4, 400+ఎమ్.జి-1, 300+ఎమ్.జి-2, 200+ఎమ్.జి-2 ఉన్నారు. ఇందులో భాగంగా మద్యంసేవించి వాహనాలను నడుతున్నందున వాహనాలను సిజ్‌చేసి, వాహననాలను నడుపుతున్న వారిపైన మరియు వాహన యజమానిపై చట్టప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. అదేవిదంగా మద్యత్రాగి వాహనం నడిపిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయు నిమిత్తం ఆర్.టి.ఏ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుంది. 2018వ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను 1507 నమోదు చేసి మద్యం సేవించి వాహనాలను నడిపిన 78 మందికి కోర్డు జైలు శిక్ష విదించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిని వారి వద్దనుండి రూ.26,94,000 జరిమానా విదించడం జరిగింది. కావున మద్యంసేవించి వాహనాలను నడుపుతు సట్టుబడుట వలన వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుట వలన వారి జీవనోపాది కోల్పోయిన వారు అవుతారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వాహన దారులు మద్యం సేవించి వాహనాలను నడుపరాదు.

కొంత మంది కాలంలో మైనర్ల తల్లిదండ్రులు వారి పిల్లలు వాహనాలు నడిపేందుకు కారకులవుతున్నట్లు వెల్లడైంది. సరైన అవగాహన లేకుండా చిన్న వయస్సులో రోడ్లపై మోటారు వాహనాలు నడపడటం వలన ప్రమదాలు సంభవించే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది కాబట్టి మోటారు వాహనాలు నడిపేందుకు నిర్దేశిత వయస్సును మోటారు వాహనాల చట్టంలో పొందుపర్చడం జరిగింది. ఈ మధ్య కాలంలో జరిగిన రహదారి ప్రమాదాల్లో మైనర్లు మృత్యువాత పడిన విషయం విధితమే. చిన్న వయస్సులో ప్రమాదాల భారినపడి విలువైన ప్రాణాలు కోల్పోవడం అత్యంత భాదాకరం, శోచనీయం.

కాబట్టి తల్లిదండ్రులు మైనర్లకు మోటారు వాహనాలు నడిపేందుకు ప్రోత్సహించకుండా హితవు చెప్పాలి. మైనర్లు లైసెన్స్‌లు లేకుండా రోడ్లపై వాహనాలు నడిపితే వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయడంతో పాటు మైనర్తకు వాహనములు ఇచికచ ప్రోత్సహిచిన తల్లిదండ్రులను లేదా సంబంధిత వాహన యజమానికి జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నది.

**(మిగతాతి తరువాత పేజిలో)**

నగరంలో వాహనదారులు తమకు ఇష్టమైన రీతిలో రోడ్డు మీద వాహనాలను ప్రార్కింగ్ చేయడం వలన ట్రాఫిక్ సమస్యలు ఎక్కువైనాయి, ఈ విదంగా వాహనాలను ఇష్టం వచ్చినట్లుగా పార్క్ చేసిన వాహన దారులపై జరిమానా విదించడంజరుగుతుది. విజయవాడ బెంజ్ సర్కిల్ నుండి పి.సి.ఆర్ వరకు నోపార్కింగ్ జోన్‌గా చేయడం జరిగింది. కావునా బందరురోడ్డులో బెంజ్ సర్కిల్ నుండి పి.సి.ఆర్ వరకు రోడ్డుకు ఇరువైపుల ఎటువంటి వాహనాలను నిలుపరాదు. ఈ నిబందనలను అతిక్రమించిన వాహనదారులపై ప్రమాద కరంగా పార్కింగ్ చేసినందుకు జరిమానావిదించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా వాహనదారులకు తెలియ జేయునది ఏమనగా ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మేట్ ధరించాలి, ధరించుట వలన తమ విలువైన ప్రాణాలను రక్షించుకోవచ్చునని, కావున తప్పని సరిగా హెల్మేట్ ధరించమని తెలియజేస్తు హెల్మేట్ ధరించని వాహన దారులకు జరిమానా విదించడంతో పాటు వారి వాహనాలను సిజ్‌చేయడం జరుగుతుందని తెయజేయడమైనది.

విజయవాడ నగరంలో ఆటోలు నడుపుతున్న వాహన దారులు ట్రాఫిక్ నిబందనలు అనగా 1+3 నిబందనలు పాటిస్తూ, పైలెట్ డ్రైవింగ్ చేయరాదు అదేవిదంగా వాహనాలకు సంబందిచిన రికార్డును కలిగి ఉండాలి. అనుమతిలేని వాహనాలు విజయవాడ నగరంలోకి ప్రవేసించరాదు, అలా నిబందనలను ఉల్లంగించిన వాహనాలను సిజ్ చేయడంతో పాటు వాహన ఎజమానిపై చట్టరిత్యా చర్యతీసుకోవడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాద రావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ మురళీ కృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.

-- xx --